పచ్చదనంతో ఆరోగ్యం : ఎమ్మెల్యే సామేల్

మద్దిరాల : మండల కేంద్రంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మద్దిరాల/నూతనకల్, ఆగస్టు 9 : పచ్చదనంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా శుక్రవారం మద్దిరాల, నూతనకల్ మండల కేంద్రాల్లో శుక్రవారం మొక్కలు నాటి మాట్లాడారు. అనంతరం ఆయా తాసీల్దార్ కార్యాలయాల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి, తాసీల్దార్లు అమీన్‌సింగ్, శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సునీత, డాక్టర్ ఆశ్రితారెడ్డి, డీటీ వంశీరాజ్, ఆర్ఐ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులున్నారు. ఉన్నారు.

చంద్రయ్య కుటుంబానికి ఎమ్మెల్యే సామేల్ పరామర్శ

తిరుమలగిరి(నాగారం), ఆగస్టు 9 : నాగారం మండలం పస్తాల గ్రామానికి చెందిన బొజ్జ చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థికసాయం అందించారు. కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిభావం కలిగి ఉండాలి : ఎమ్మెల్యే పద్మావతి


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

చిలుకూరు, ఆగస్టు 9 : ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని సీతానగరంలో శుక్రవారం గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు తొడేటి సత్యనారాయణ, రాంబాబు, వెంకన్న, పుల్లారావు, విజయ్, రామిరెడ్డి పాల్గొన్నారు.

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి

నడిగూడెం, ఆగస్టు 9 : ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ దుకాణాలను శుక్రవారం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. సిరిపురంలో ఆదర్శ రైతు శేషుకుమార్‌కు చెందిన ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్‌ను సందర్శించారు. సాగులో చేపట్టిన విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఇన్‌చార్జి మండల వ్యవసాయ అధికారి దేవ ప్రసాద్, ఏఈఓ పిచ్చయ్య, వినోద్ పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలపై కార్యదర్శులకు శిక్షణ

కోదాడ రూరల్, ఆగస్టు 9 : మండల పరిధిలోని గుడిబండ రైతువేదికలో శుక్రవారం కోదాడ డివిజన్ పరిధి కార్యదర్శులకు పంచాయతీ ఎన్నికల సన్నాహక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ రాజ్ అధికారి(డీపీఓ) యాదగిరి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో తప్పుల సవరణలు, ఓటింగ్ యంత్రం, నూతన ఓటర్లపై కార్యదర్శులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు, ఎంపీఓలు, కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం పెరుగుతుంది : కిరణ్

సూర్యాపేట రూరల్, ఆగస్టు 9 : ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం పెరుగుతుందని కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ అన్నారు. మండల పరిధిలోని ఇమాంపేట గ్రామంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేశ్, డి.ఆదర్శ్, ఎ.నరేశ్, పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న, మాజీ సర్పంచ్ ఉపేందర్, రైతులు పాల్గొన్నారు.

సింగల్ బెడ్రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

- రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హౌసింగ్ ఎండీ గౌతమ్

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి సింగల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలిస్తున్న రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హౌసింగ్ ఎండీ గౌతమ్

హుజూర్‌నగర్, ఆగస్టు 9 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సింగల్ బెడ్రూమ్ ఇండ్లను నాణ్యతగా, త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర మన్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హౌసింగ్ ఎండీ గౌతమ్ గుత్తేదారులను ఆదేశించారు. పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మాణంలో ఉన్న సింగిల్ బెడ్రూమ్ ఇండ్లను శుక్రవారం ఆయన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ 2,160 ఇండ్ల నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు వేగవంతం చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి తదితరులున్నారు.

ఇంట్లోకి మురుగు వస్తుందని విద్యుత్ నిలిపివేత

ట్రాన్స్‌ఫార్మర్‌కు తాళం వేసిన దృశ్యం

నేరేడుచర్ల, అగస్టు 9 : మురుగునీరు ఇంట్లోకి వస్తుందని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోక పోవడంతో ట్రాన్స్‌ఫార్మర్‌కు తాళం వేసి విద్యుత్ సరఫరాను నిలిపివేసిన ఘటన నేరేడుచర్ల మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. మండలంలోని పుల్గంబండ తండా పంచాయతీ పరిధిలోని జగనాతండాకు చెందిన రమావత్ శివ ఇంట్లోకి మురుగు నీరు వస్తుందని, అధికారులకు ఏన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదనే కోపంతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తాళం వేశాడు. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి గ్రామంలో నీరు లేక గ్రామస్తులు నానా ఇబ్బందులు పడ్డారు. స్థానికులు విలేకరులు, పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు శివకు నచ్చజెప్పినా వినలేదు. బలవంతంగా తాళం తీయిస్తే విద్యుత్ తీగలు పట్టుకొని ఆత్మహత్యకు పాల్పడుతానని బెదిరించడంతో చేసేది లేక పోలీసులు వెనుదిరిగారు. ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ లైన్‌మెన్ సైదులును ఘటనా స్థలానికి పంపి ట్రాన్స్‌ఫార్మర్ తాళం తీయాల్సిందిగా ఆదేశించాడు. సైదులు శివతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని, ప్రస్తుతం తాళం తీయాలని కోరగా.. శివ అంగీకరించడంతో వివాదం ముగిసింది.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

కుప్పిరెడ్డిగూడెంలో మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

సూర్యాపేట రూరల్, ఆగస్టు 9 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. పట్టణంలోని 10 వార్డు కుప్పిరెడ్డిగూడెంలో వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం ట్రీ పార్కులో మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు వరుణ్, సురేశ్, సతీశ్, సుందర్, శ్వేత, సువర్ణ, ఉమా, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత : చైర్‌పర్సన్ ప్రమీల

కోదాడ రూరల్, ఆగస్టు 9 : వన మహోత్సవంలో నాటిన మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. పట్టణ పరిధిలోని ఉత్తమ్ పద్మావతి కాలనీలో 'స్వచ్ఛదనం- పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసి మాట్లాడారు. వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర్‌రావు, కౌన్సిలర్ బాణోత్ వెంకటరమణ, బాల్‌రెడ్డి, ఇంచార్జి కమిషనర్ రమేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

కోదాడ రూరల్, ఆగస్టు 9 : పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన కొత్తపల్లి గోపి వద్ద మాతానగర్‌కు చెందిన బత్తుల సాయికుమార్ 25 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి ముడుసు సైదిబాబుతో కలిసి బస్టాండ్ సెంటర్‌లోని వీధిలో మరో వ్యక్తికి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఆటో, రెండు సెల్‌ఫోన్లు, 25 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

ఆదివాసీలు ఆర్థికంగా బలోపేతం కావాలి : డీటీడీఓ శంకర్

మాట్లాడుతున్న డీటీడీఓ శంకర్

బొడ్రాయిబజార్, ఆగస్టు 9 : ఆదివాసీలు జాతి మూలాలను మరువకుండా, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుంటూ మూఢ నమ్మకాలను వీడి ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శంకర్ అన్నారు. ప్రపంచ, ఆదివాసీ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుడు నాగేందర్‌నాయక్, తిలక్‌నగర్ జీపీఎస్ హెచ్ఎం చంద్రశేఖర్, గిరిజన సంక్షేమ వసతి గృహం అధికారి కె.కవిత, సీనియర్ అసిస్టెంట్ ప్రియాంక, ఆలిండియా బంజార సేవా సంఘం నాయకులు లచ్చిరాంనాయక్ పాల్గొన్నారు.

'క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం'

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎస్‌కేఎం నాయకులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 9 : క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని సంయుక్త కిసాన్ మోర్చ జిల్లా కన్వీనర్లు మల్లు నాగార్జున్‌రెడ్డి, మండారి డేవిడ్‌కుమార్ పిలుపునిచ్చారు. 1942లో క్విట్ ఇండియా నినాదం, నాగసాకిపై అమెరికా బాంబుల దాడి, ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఎస్‌కేఎం పిలుపు మేరకు శుక్రవారం స్థానిక కొత్తబస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేసి ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎఐటీయుసీ జిల్లా నాయకుడు దంతాల రాంబాబు, సీఐటీయు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, శంకర్, యాదగిరిరావు, గోపి, రవి, కిరణ్, వెంకన్న తదితరులున్నారు.

ఆంజనేయ స్వామి ఆలయంలో గదుల ఏర్పాటుకు శంకుస్థాపన

చింతలపాలెం, ఆగస్టు 9 : భక్తుల సౌకర్యార్థం మండల కేంద్రంలోని ఉమామహేశ్వర ఆంజనేయ స్వామి ఆలయంలో గదుల ఏర్పాటుకు శుక్రవారం శంకుస్థాపన చేసినట్లు ఆలయ చైర్మన్ అంబటి రామకృష్ణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్ఐ సైదిరెడ్డి, ఇంద్రారెడ్డి, నరేందర్‌రెడ్డి, సురేందర్, సీతారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వీరబాబు, అంకరాజు, కోటిరెడ్డి, లచ్చిరెడ్డి, నరేందర్‌రెడ్డి, ఏసు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చింతలపాలెం ఎంపీడీఓ బదిలి

చింతలపాలెం, ఆగస్టు 9 : మండల ఎంపీడీఓను బదిలీ చేయాలని 16 పంచాయతీల కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో పవన్ కుమార్‌ను జాజిరెడ్డిగూడేనికి బదిలీ చేస్తూ కలెక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం చింతలపాలెం ఎంపీఓగా పనిచేస్తున్న భూపాల్‌రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఎర్రవరం పీఏసీఎస్‌లో రుణమాఫీపై విచారణ

కోదాడ రూరల్, ఆగస్టు 9 : మండల పరిధిలోని ఎర్రవరం పీఏసీఎస్ సిబ్బంది నిర్లక్ష్యంతో 65 మంది రైతులు రుణమాఫీకి దూరమైన విషయం తెలిసిందే. ఈ విషయంపై జిల్లా సహకార సంఘం అధికారి పద్మ ఆదేశాల మేరకు శుక్రవారం అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.కృష్ణ విచారణ చేపట్టారు. పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాస్‌రావు డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 12 మందికి 8 మంది హాజరయ్యారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించడంతో అధికారులు దురుసుగా మాట్లాడుతూ తమపై చర్యలు ఏలా తీసుకుంటారు అని వాగ్వాదానికి దిగారు. ఈనెల 30వ తేదీ నాటికి రైతులకు రుణమాఫీ కాకుంటే అధికారులపై చర్యలు తీసుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు చైర్మన్ తెలిపారు. సమగ్ర నివేదికను జిల్లా అధికారికి పంపనున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు.

సూర్యాపేట వాసికి మోనాడ్ విశ్వవిద్యాలయం డాక్టరేట్

పులి సునీత

బొడ్రాయిబజార్, ఆగస్టు 9 : జిల్లా కేంద్రానికి చెందిన పులి సునీతకు ఉత్తరప్రదేశ్‌లోని మోనాడ్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. సునీత నల్లగొండలోని మహిళా డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఎక్స్‌ప్లోరింగ్ ది ఎథనోమెడిసినల్ విస్డమ్ ఆఫ్ ఫోర్ ట్రైబల్ కమ్యూనిటీస్ అనే అంశంపై డాక్టర్ దేవేంద్రకుమార్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్‌ను పొందినట్లు ఆమె తెలిపారు.

డిపో ఏర్పాటు చేయాలని ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్‌కు వినతి

తిరుమలగిరి, ఆగస్టు 9 : మండల కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్‌కు తిరుమలగిరి బస్ డిపో సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని 60 గ్రామాలకు కేంద్రంగా ఉన్న తిరుమలగిరిలో డిపో ఏర్పాటు అవసరం ఉందని కోరుతూ వినతిలో పేర్కొన్నట్లు లింగయ్య తెలిపారు.

ప్రభుత్వ కళాశాలలోని సమస్యలను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

నేరేడుచర్ల, ఆగస్టు 9 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు అభి, నాయకులు సాయి, వరుణ్, వినయ్, గోపి, స్వాతి ఉన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి : రవికుమార్

తిరుమలరి(తుంగతుర్తి), ఆగస్టు 9 : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆరోగ్య విస్తరణ అధికారి రవికుమార్ అన్నారు. మండల పరిధిలోని అన్నారం జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై శుక్రవారం ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అన్నారం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సునీతరాణి, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, రజిత, నాగమణి పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలి : ఎస్ఐ ఐలయ్య

తిరుమలగిరి(నాగారం), ఆగస్టు 9 : యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని ఎస్ఐ ఐలయ్య అన్నారు. నాగారం మండల కేంద్రానికి చెందిన వంగూరి అంజీయాదవ్ ఏర్పాటు చేసిన టీ సెంటర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.

నేరేడుచర్లలో డ్రై డే

నేరేడుచర్ల, ఆగస్టు 9 : మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో శుక్రవారం మున్సిపల్ సిబ్బంది డ్రై డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాత నేరేడుచర్ల, శాంతినగర్, బట్టవాని కుంట, రామాపురం, కోట్లగడ్డలో వీధులన్నీ తిరిగి ఇండ్ల ఆవరణలోని పాత వస్తువులు, సామగ్రిలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆఫీసర్ ఎస్ కే. నజీర్, ఆర్పీ శివ లక్ష్మి, నగేశ్, రాములు ఉన్నారు.

ఎస్‌టీయూ అధ్యక్షుడిగా నరసింహారావు

నేరేడుచర్ల(గరిడేపల్లి) ఆగస్టు 9 : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) గరిడేపల్లి మండల శాఖ అధ్యక్షుడిగా మండలంలోని రాయినిగూడెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మీసాల నరసింహారావును నియమిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వర్‌రావు శుక్రవారం ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం పని చేస్తున్న గొర్రె నాగరాజు కొనసాగుతారని పేర్కొన్నారు. నాయకులు నాగరాజు, శివయ్య, వెంకటేశ్వర్లు, గోవిందునాయక్, రమేశ్, లక్ష్మయ్య, రంగయ్య, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్, విజయకుమారి, శశికళ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి : ఈఈ

నడిగూడెం, ఆగస్టు 9 : మండల కేంద్రంలోని ఎల్-35 ఎత్తిపోతల పథకం నుంచి శుక్రవారం అధికారులు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈఈ సత్యనారాయణ మాట్లాడుతూ సాగు నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏఈ దుర్గయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పుట్టా రమేశ్, వీరారెడ్డి, అనంతుల ఆంతయ్య, రైతులు పాల్గొన్నారు.


చంద్రశేఖర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ తదితరులు

చంద్రశేఖర్ కుటుంబాన్ని ఆదుకుంటాం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నూతనకల్, ఆగస్టు 9 : ఆత్మకూర్(ఎస్) మండల నమస్తే తెలంగాణ పత్రికా విలేకరి, మండలకేంద్రానికి చెందిన బోయిన్ల చంద్రశేఖర్ అకాల మరణం బాధాకరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, చంద్రశేఖర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రశేఖర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, నాయకులు బత్తుల సాయిల్‌గౌడ్, చూడి లింగారెడ్డి, బత్తుల విద్యాసాగర్, కొచ్చర్ల బాబు, బత్తుల విజయ్, గుగులోతు సురేందర్‌నాయక్, ఉప్పుల వీర్‌యాదవ్, మొగుళ్ల వెంకన్న, యాదగిరి, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు మాజీ ఎమ్మెల్యే కిశోర్ పూజలు

ముత్యాలమ్మకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్

మద్దిరాల, ఆగస్టు 9 : మండలంలోని ముకుందాపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ముత్యాలమ్మ పండగకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరై పూజలు చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్, మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచ్ అక్కిరెడ్డి జ్యోతీ ఉపేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నిందితుల వివరాలు తెలియజేస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

ఆరుగురు దొంగలు అరెస్ట్

- మరొకరు పరార్
- 35.4 తులాల బంగారం, 10 తులాల వెండి, 6 సెల్‌ఫోన్లు, 3 బైక్‌లు స్వాధీనం
- వివరాల వెల్లడించిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేట టౌన్, ఆగస్టు 9 : జిల్లా వ్యాప్తంగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తుల్లో ఆరుగురిని అదుపులోకి తీసుకోగా మరొకరు పరార్ అయినట్లు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం కేసు వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మేళ్లచెర్వు మండలం రామాపురం గ్రామానికి చెందిన కొట్టె సురేశ్, ఖమ్మం జిల్లాకు చెందిన పాకలపాటి ధర్మతేజ, సోమా రమేశ్, మునగాల మండలానికి చెందిన అంతాని ఎలమంద, ఒళ్లోజు సతీశ్, డాకూరి ఉపేందర్, అయితగోని గోపి నిద్రిస్తున్న, ఒంటరిగా ఉన్న మహిళల ఒంటిపై అభరణాలే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. నిర్మానుష్య ప్రాంతాల్లో దంపతులు, ప్రేమ జంటలను బెదిరించి దోపిడీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. వీరిని మునగాల, హుజూర్‌నగర్, చివ్వెంల పోలీసులు అరెస్ట్ చేసి రూ.30 లక్షలు విలువ చేసే 35.4 తులాల బంగారం, 10 తులాల వెండి, 6 మొబైల్ ఫోన్లు, 3 బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. చివ్వెంల పరిధిలో అరెస్టయిన వారిలో అయితగోని గోపి పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీసీఎస్ సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డు అందజేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సూర్యాపేట సీఐ సురేందర్‌రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, సీసీఎస్ సీఐ ఆనంద్ కిషోర్, ఎస్ఐలు వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్, ముత్తయ్య, సాయి ప్రశాంత్, రత్నం పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ శుక్రవారం

బొడ్రాయిబజార్/నేరేడుచర/మేళ్లచెర్వు/మఠంపల్లి , ఆగస్టు 9: శ్రావణమాసం మొదటి శుక్రవారాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సూర్యాపేటలోని సంతోషిమాత ఆలయంలో ప్రధానార్చకుడు ఇరువంటి శివరామకృష్ణశర్మ ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి భక్తులు సమర్పించిన పట్టు వస్త్రాలతో అలంకరించారు. కుంకుమార్చనలు, ఉద్యాపన వ్రతం నిర్వహించారు. అదే విధంగా సూర్యాపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో బదరీ నారాయణస్వామి తిరునక్షత్రం సందర్భంగా లక్ష తులసి దళాలతో సహస్రనామ అర్చన చేశారు.

నేరేడుచర్లలో అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించారు. విజయదుర్గ ఆలయంలో మొలుగు శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. మేళ్లచెర్వు వనదుర్గ, కనకదుర్గ అమ్మవారి ఆలయాల్లో అభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు. మఠంపల్లి మండల కేంద్రంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు చేశారు.

కోనో కార్పస్ చెట్లను తొలగించాలి : భార్గవ్

నేరేడుచర్ల, ఆగస్టు 9 : పర్యావరణానికి హాని కలిగించే కోనో కార్పస్ చెట్లను తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు ఉట్కూరు భార్గవ్ సైదులు శుక్రవారం ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పెద్దపంగ అజయ్‌కుమార్, సైదులు, మధు, రాంబాబు ఉన్నారు.

ఆశ వర్కర్‌ను దూషించిన అధికారిపై చర్యలు తీసుకోవాలి : సీఐటీయూ

నేరేడుచర్ల, ఆగస్టు 9 : ఆశ వర్కర్‌ను అసభ్య పదజాలంతో దూషించిన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పీహెచ్‌సీ సూపర్‌వైజర్ మధుపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని చౌరస్తా వద్ద రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, ఆశలు తులసి, మంజుల స్వప్న, లక్ష్మీ, విజయరాణి, ధనలక్ష్మి, జ్యోతి, సుకన్య, సునీత, యశోద, స్వర్ణ ఉన్నారు.

'కల్లుగీత కార్మికుల రాతలు మారడం లేదు'

బొడ్రాయిబజార్, ఆగస్టు 9 : ప్రభుత్వాలు మారినా కల్లుగీత కార్మికుల రాతలు మారడం లేదని ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్